క్లుప్తంగా

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు



చిన్నకోడిశలో ఫెర్టికమ్ సీడ్ డ్రిల్ యంత్రం ద్వారా వరి వెదలు వేస్తున్న దృశ్యం

రేగిడి: ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు పొందవచ్చని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ బి.లక్ష్మీనరసింహమూర్తి తెలిపారు. మండలంలోని చిన్నకోడిశ గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు నెల్లి నారాయణరావుకు చెందిన పొలంలో ఫెర్టికమ్ సీడ్ డ్రిల్ యంత్రం ద్వారా వరి వెద వేయడంపై శనివారం అవగాహన కల్పించారు. వ్యవసాయంలో నూతన పద్ధతులు, యాంత్రీకరణ ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం ఆర్జించవచ్చన్నారు. సమయం కూడా ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



ఎన్నికల నిబంధనలు పాటించాలని పినపెంకి గ్రామస్తులను కోరుతున్న సీఐ తిరుమలరావు

బాడంగి: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని బొబ్బిలి సీఐ తిరుమలరావు కోరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో అతిసమస్యాత్మక గ్రామంగా గుర్తించిన పినపెంకిలో ఎన్నికల నిబంధనలు, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడంపై గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున ఎవరూ ఎటువంటి గొడవలకు పాల్పడవద్దన్నారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి, ఓటు వేయాలని కోరారు. తగాదాలకు పాల్పడే అవకాశం ఉందన్న అనుమానం ఉన్న వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఎస్ఐ ఆర్.జయంతి ఉన్నారు.

రూ.80 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు

రాజాం: మండలంలోని గడిముడిదాం గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో ఇంటింటికీ తాగునీరు అందేలా కుళాయిలు ఏర్పాటు చేశారు. వేసవి ఎండల నేపథ్యంలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ప్రతీ ఇంటికి మంచినీరు అందించే ఉద్దేశ్యంతో ఈ పనులు చేపట్టామని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు.

వలంటీర్ల రాజీనామా



తెర్లాం: వెలగవలసలో రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

తెర్లాం: మండలంలోని కవిరాయునివలస, వెలగవలస గ్రామాల్లో పనిచేస్తున్న వలంటీర్లంతా శనివారం రాజీనామా చేశారు. అనంతరం వారంతా తమ రాజీనామా పత్రాలను వారి పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న తమపై టీడీపీ, దాని అనుబంధ సంఘాల నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, తమను విధులు నిర్వహించకుండా చేశారని వారు తెలిపారు. దీంతో తామంతా రాజీనామా చేశామన్నారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు తాముంతా పనిచేస్తామని, ప్రతీ ఇంటికి వెళ్లి, సీఎం జగన్ చేసిన మంచిని వివరిస్తామన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



అరసాడ జంక్షన్ వద్ద కారు డిక్కీలో తనిఖీలు చేస్తున్న ఎస్ఐ జనార్దన్

వంగర: ఎన్నికల వేళ పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. మండలంలోని అరసాడ జంక్షన్ వద్ద శనివారం వాహనాలను తనిఖీ చేసిన ఎస్ వై.వి.జనార్దన్, సిబ్బంది.. ఎన్నికల నిబంధలు అతిక్రమిస్తూ నగదు, మద్యం తరలించకూడదని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు.

చోడి సాగుపై అవగాహన

రేగిడి: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మునకలవలస, కొర్లవలస, బూరాడ, సోమరాజుపేట, అంబఖండి గ్రామ రైతు భరోసా కేంద్రాల్లో చోడిపంట సాగుపై శనివారం అవగాహన కల్పించారు. ఏవో జి.మురళీకృష్ణ మాట్లాడుతూ మార్కెట్‌లో రాగి(చోడి) పిండికి మంచి డిమాండ్ ఉందని, ఈ పంట సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. ప్రతీ రైతు చోడి సాగుకు ముందుకు రావాలన్నారు.

వైఎస్సార్ సీపీకే పట్టం కట్టండి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్



నందబలగ పంచాయతీ, లక్ష్మీపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

రాజాం: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగించేందుకు రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ వైఎస్సార్ సీపీకే పట్టంకట్టాలని వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, పార్టీ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దోసరి, రామినాయుడువలస, నందబలగ గ్రామాల్లో శనివారం పర్యటించిన వారికి ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన వారు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. రాష్ట్రం, రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, ఆ దిశగా ఆయన తన ఐదేళ్ల అధికారంలో సుపరిపాలన అందించారన్నారు. సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి, మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యంను తీసుకువచ్చారన్నారు. సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా చేశారన్నారు. అలాగే ప్రజల మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిస్తూ ప్రతీ సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా ఆస్పత్రులు, పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. వీటితో పాటు ప్రతీ వర్గంలోని ప్రజలకు లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. లంచాలకు తావులేకుండా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారన్నారు. ప్రస్తుతం అమలులోని పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేయడంతో పాటు సభలు, సమావేశాలు, సదస్సుల్లో ఇచ్చిన మరెన్నో హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ప్రజలకు మరింత మేలు జరగాలంటే మళ్లీ సీఎం జగనన్ననే ముఖ్యమంత్రిని చేయాలన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, జగనన్నకు కానుకగా ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీలు యాలాల వెంకటేష్, నక్క వర్షిణి, యూత్ అధ్యక్షుడు గెడ్డాపు అప్పలనాయుడు, దోసరి సర్పంచ్ తులసినాయుడు, ఎంపీటీసీ వాసు, నందబలగ సర్పంచ్ ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు చిన్నంనాయుడు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అప్పారావు, కంచరాం ఎంపీటీసీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీవి హత్యా రాజకీయాలు



రాజాం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సత్తిబాబును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్

రేగిడి: రౌడీషీటర్లు, పోలీస్ కేసులు ఎక్కువగా ఉన్న వారికే టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయించి, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మండిపడ్డారు. మండలంలోని పారంపేటలో టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కడగల సత్తిబాబు కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌తో కలిసి ఎమ్మెల్సీ శనివారం పరామర్శించారు. అనంతరం రాజాం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సత్తిబాబు వద్దకు వెళ్లి, ఆయన ఆరోగ్యంపై ఆరాతీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. తామంతా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఆ తర్వాత విలేకరులతో మాట్లాడిన ఎమ్మెల్సీ.. టీడీపీకి హత్యా రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య అని, డబ్బులు బాగా ఖర్చు చేయగలిగి, రౌడీయిజం చేసిన వారికే చంద్రబాబు టిక్కెట్లు ఇచ్చారని విమర్శించారు. రాజాంలో ఇటీవల జరిగిన చంద్రబాబు సభకు జనాలు రాలేదని, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ నామినేషన్‌కు జనాలు ఎక్కువగా వచ్చారన్న అసూయతో చంద్రబాబు, ఆయన పార్టీ నేతలు రాజాం నియోజకవర్గంలో భయానక వాతావరణం సృష్టించేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. ప్రజలంతా వారిని, వారి చర్యలను గమనిస్తున్నారని, మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పోలీస్ యంత్రాంగం కూడా అప్రమత్తమై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, సత్తిబాబుపై దాడికి పాల్పడిన టీడీపీ కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నేత 'గునుపూరు'



పార్టీ కండువా వేసి, రామునాయుడిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

రాజాం: మండలంలోని గడిముడిదాం గ్రామానికి చెందిన టీడీపీ నేత గనుపూరు రామునాయుడు ఆయన అనుచరులతో కలిసి శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామంలోని ఎంపీపీ లావేటి సులోచన స్వగృహం వద్ద పార్టీలో చేరిన ఆయనకు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పార్టీ కండువా వేసి, సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగిస్తున్న సుపరిపాలన నచ్చడంతోనే తాను పార్టీలో చేరానని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు తనవంతు కృషి చేస్తానని రామునాయుడు తెలిపారు. రామునాయుడు తండ్రి తిరుపతినాయుడు గ్రామ సర్పంచ్‌గా సేవలందించారు. బలమైన టీడీపీ నేతగా నియోజకవర్గంలో ఆయనకు మంచి గుర్తింపు కూడా ఉంది. ఆయన మరణానంతరం రామునాయుడు రాజకీయంగా ఆ స్థానాన్ని భర్తీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన చేరిక నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి మరింత బలాన్నిస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. కార్యక్రమంలో పార్టీ రాజాం రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటివలస గ్రామంలో శాసపు కృష్ణంనాయుడు జ్ఞాపకార్థం శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో రాజాంకు చెందిన అమృత ఆస్పత్రి వైద్యులు డాక్టర్ గార రవిప్రసాద్, వావిలపల్లి అప్పలనాయుడులు పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. అనంతరం వృద్ధాప్యంలో వచ్చే రోగాలు, వేసవి ఎండల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఎంహెచ్‌వో ఎస్.కూర్మినాయుడు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలోని బూరాడ, చిన్నశిర్లాం, పెద్దశిర్లాం తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులకు శనివారం వైద్యసేవలు అందించారు. అనంతరం వేసవి ఎండల కారణంగా వడదెబ్బ బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతిఒక్కరూ ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.

నిశితంగా పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించాలి

- ఎన్నికల పరిశీలకులు తలాత్ ఫర్వేజ్ ఇక్బాల్ మొహిల్లా



పోలింగ్ ఏర్పాట్లపై ఆర్‌వో జోసెఫ్‌తో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు తలాత్ ఫర్వేజ్ ఇక్బాల్ మొహిల్లా

రాజాం సిటీ: నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను నిశితంగా పరిశీలించాలని ఎన్నికల పరిశీలకులు తలాత్ ఫర్వేజ్ ఇక్బాల్ మొహిల్లా సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన ఆర్‌వో కార్యాలయంలో, కంట్రోల్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎంల రూమ్‌లపై ఆరాతీశారు. అనంతరం రికార్డులను పరిశీలించి, కోడ్ ఆఫ్ కాండాక్ట్ అమలు, సోషల్ మీడియా పరిశీలనపై ఆరాతీసి, పలు సూచనలు చేశారు. అలాగే సీ–విజిల్‌లో నమోదయ్యే ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో తప్పులు జరగకుండా చూడాలని, ఆర్‌వో జోసెఫ్‌కు సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, లైటింగ్, టెంట్లు ఉంచాలన్నారు. నియోజకవర్గం రూట్ మ్యాప్‌ను పరిశీలించిన తర్వాత రాజాం ప్రభుత్వ హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఏర్పాట్లను గమనించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కేంద్రాల్లో సమస్యలు ఉంటే బీఎల్‌వోలు ఆర్‌వోకు తెలియజేయాలన్నారు. క్యూలైన్, కేంద్రం లోపల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయన వెంట ఏఈఆర్ కృష్ణంరాజు, డీటీ ప్రకాష్, సీఐలు డి.మోహనరావు, ఎస్.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం కొనసాగింపు

- ఎన్నికల ప్రచారంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన, పక్కనే ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైన టీడీపీ అధినేత చంద్రబాబును నమ్మవద్దని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు సాధ్యమని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మండలంలోని రొంపల్లివలస, నరసాపురం, దుప్పలపూడి, పాతరేగ, కొత్తరేగ, పాడివానివలస, కోటశిర్లాం, మామిడివలస గ్రామాల్లో వారు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి, ఆప్యాయంగా అందరినీ పలకరిస్తూ ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో పొరపాటున టీడీపీకి ఓటేసి, గెలిపిస్తే ప్రస్తుతం అమలులోని సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతాయన్నారు. గతంలో టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. వచ్చే ఐదేళ్లు కూడా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో సీఎం జగనన్న మేనిఫెస్టో విడుదల చేశారని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తూ పథకాలను విస్తరించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు వడ్డీ లేని విదేశీ విద్య రుణం అందించే సాహసం సీఎం జగన్‌కే సాధ్యమన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కూడా మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లు రెండూ వేసి, తమను గెలిపించి, వైఎస్సార్ సీపీకి భారీ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సీహెచ్ లక్ష్మణరావు, జెడ్పీటీసీ ఎ.సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు ఎ.లక్ష్మణ్‌నాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ సింహాచలంనాయుడు పాల్గొన్నారు.

ఎవరి ఫ్యాన్ అయినా ఓటు ఫ్యాన్‌కే..

బొబ్బిలి: ప్రజలు ఎవరి ఫ్యాన్ అయినా వారి ఓటు మాత్రం ఫ్యాన్ గుర్తుకేనని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. పట్టణ పరిధిలోని 28వ వార్డులో కౌన్సిలర్ పాలవలస ఉమాశంకర్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి, జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ఎన్నికల వేళ మాయమాటలు చెప్పే టీడీపీ నేతలను నమ్మవద్దని, ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసిన వైఎస్సార్ సీపీ నేతలకే అండగా నిలవాలని కోరారు. అందరూ బాగుండాలనే సీఎం జగనన్న అనేకానేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రతీ వర్గంలోని ప్రజలకు మేలు చేశారన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయన పథకాలు అందించిన తీరు దేశానికే ఆదర్శమన్నారు. అప్పట్లో టీడీపీ వారికే పథకాలు దక్కేవన్నారు. అప్పటి టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యేల ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుపై వేసి, తమను గెలిపించి, జగనన్నకు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, మాజీ మంత్రి పి.జగన్మోహనరావు, రాష్ట్ర ఆర్థిక మండలి మాజీ సభ్యుడు టి.భాస్కరరావు, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్.వేణుగోపాలనాయుడు, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు టి.రామసుధీర్, పట్టణ ఇన్‌చార్జ్ ఆర్.ఈశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిఅస్త్రం తయారీపై అవగాహన

సంతకవిటి: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో అగ్నిఅస్త్రం తయారీపై ప్రకృతి వ్యవసాయం సిబ్బంది శనివారం అవగాహన కల్పించారు. ఎకరం విస్తీర్ణానికి సరిపోయేంత అగ్నిఅస్త్రం తయారీకి 20 లీటర్ల ఆవుమూత్రం, 5 కిలోల వేపాకు ముద్ద, జిల్లేడు ఆకులు, కిలో మిరపకాయలు, కిలో వెల్లుల్లి, కిలో పొగాకు మి శ్రమాన్ని బాగా మరిగించి, వడపోసి, చల్లారిన తర్వాత పంటపై పిచికారీ చేయాలన్నారు. మొ క్కజొన్న, వంగ, మిరప, టమాటా, క్యాబేజి వంటి పంటలపై ఈ అగ్నిఅస్త్రం పిచికారీ చేయడం ద్వారా కత్తెరపురుగు, కాండం తొలచుపురుగులను నియంత్రించవచ్చన్నారు.

మేనిఫెస్టోతో అన్నివర్గాలకు లబ్ధి



మల్లంపేటలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై మాట్లాడుతున్న పార్టీ మహిళా నేతలు చిన్నమ్మలు, అచ్యుతవల్లి, తదితరులు

బొబ్బిలి: వైఎస్సార్ సీపీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోతో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పార్టీ మహిళా నేతలు తూముల అచ్యుతవల్లి, శంబంగి చిన్నమ్మలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మల్లంపేటలో శనివారం రాత్రి పర్యటించిన వారు ఇంటింటికీ వెళ్లి, ఈ ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. అలాగే పార్టీ కొత్తగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని హామీలను తెలిపి, కాసేపు మాట్లాడారు. అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమం కోరుతూ సీఎం జగనన్న మేనిఫెస్టోలో హామీలను పొందుపరిచారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వైఎస్సార్ సీపీని గెలిపించుకుని, సంక్షేమ పాలన కొనసాగించుకోవాలని వారు కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

ప్రచార పర్వం

వైఎస్సార్ సీపీ నేతలు ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. శనివారం జరిగిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన ప్రజాప్రతినిధులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నేతలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడం విశేషం.

–సాక్షి నెట్‌వర్క్.



మెంటాడ: జయతి గ్రామంలో వైఎస్సార్ సీపీ నేతల ఎన్నికల ప్రచారం



బాడంగి: పూడివలసలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న జిల్లా జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్



తెర్లాం: వి.చిన్నయ్యపేటలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న వైఎస్సార్ సీపీ మండల నాయకులు



బొబ్బిలి: మల్లంపేటలో ప్రచారంలో వైఎస్సార్ సీపీ మహిళా నేతలు

రెండు పూటలా పనులు చేయాలి



రామభద్రపురం: పాతరేగలో వేతనదారులకు సూచనలిస్తున్న ఎంపీడీవో ఈశ్వరమ్మ

రాజాం సిటీ: మండలంలోని ఎం.జె.వలస గ్రామ వెలమవాని చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో కె.సాయిరాం శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన వేతనదారుల మస్టర్లు చూసి, పనిలోకి వచ్చిన వారికే మస్టరు వేయాలని, తప్పుడు మస్టర్లు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వేసవి ఎండల నేపథ్యంలో చల్లగా ఉన్న సమయంలో రోజుకు రెండు పూటలా పనులు చేసుకోవాలని వేతనదారులకు తెలిపారు. నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 వేతనం గిట్టుబాటు అవుతుందన్నారు. పని ప్రదేశంలో తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స కిట్‌లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.



రాజాం సిటీ: వేతనదారుల మస్టర్లు పరిశీలిస్తున్న ఏపీవో సాయిరాం

రామభద్రపురం: మండలంలోని పలు గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో ఈశ్వరమ్మ శనివారం పరిశీలించారు. వేసవి ఎండల దృష్ట్యా వడదెబ్బ బారినపడకుండా ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటలు నుంచి 5 గంటల వరకు పని చేసుకోవాలన్నారు.

రేగిడి: మండలంలోని చిన్నశిర్లాం గ్రామ తోటపల్లి పిల్లకాలువలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో ఎస్.హరనాథరావు శనివారం పరిశీలించారు. సాగునీటి కాలువల్లో ఉపాధి పనులు సక్రమంగా చేపట్టాలని ఆయన సూచించారు.